క్లుప్తంగా

నేత్రపర్వం.. సీతారామ కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



అశేషంగా హాజరైన భక్తులు

రామకుప్పం: మండలంలోని చెల్దిగానిపల్లి రామమందిరంలో శుక్రవారం సాయంత్రం శ్రీ సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. ఏటా ఆషాఢ ద్వాదశి రోజున సీతారాముల కల్యాణం ఆనవాయితీ. సీతారాముల ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం వేదికపై కొలువుదీర్చి వేదోక్తంగా కల్యాణం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు కల్యాణాన్ని వీక్షించి తరించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే



ఇంటింటి సర్వేలో వైద్య సిబ్బంది

పలమనేరు: కుష్టు వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి ఉచితంగా చికిత్సలను అందించేందుకు స్థానిక వైద్య సిబ్బంది శుక్రవారం మండలంలోని కూర్మాయి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించింది. మండల ఆరోగ్య విస్తరణ అధికారి జయశంకర్ మాట్లాడుతూ జూలై 15 వరకు మండలంలో ఈ సర్వే జరుగుతుందని తెలిపారు. ముందుగా గుర్తించి చికిత్స చేసుకుంటే తప్పకుండా నయమవుతుందని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది మాధవి, ఆశావర్కర్ గీత తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి వితరణ



రొంపిచెర్ల: మండలంలోని బుసిరెడ్డిగారిపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన రెడ్డిప్రసాద్ నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ రెడ్డిప్రసాద్ ఏటా విద్యాసామగ్రి వితరణ చేయడం అభినందనీయమన్నారు. హెచ్ఎం సదాశివ రెడ్డి, మాజీ సర్పంచ్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బలి బండి ఊరేగింపు



ఊరేగింపుగా వెళుతున్న భీమ పాత్రధారి

సదుం: మండలంలోని బట్టువారిపల్లెలో మహాభారత యజ్ఞంలో భాగంగా శుక్రవారం బలి బండి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భీమ పాత్రధారి సమీప గ్రామాల్లో బలిబండిపై ఊరేగాడు. బకాసురుని బారి నుంచి ప్రజలను రక్షించే ఘట్టంలో భాగంగా ఆహార పదార్థాలను భీముడు సేకరించేందుకు వచ్చిన ప్రత్యేక వాహనానికి గ్రామస్తులు పూజలు నిర్వహించి, ఆహార పదార్థాలు సమర్పించారు. సేకరించిన ఆహార పదార్థాలకు పూజలు చేసి భక్తులకు పంచి పెట్టారు. ఈఘట్టాన్ని హరికథ రూపంలో భాగవతారిణి జ్యోత్స్న వివరించారు. శ్రీవేంకటేశ్వర కళా నాట్య మండలి సభ్యులు నాటక ప్రదర్శన నిర్వహించారు.

జనావాసాల్లో చర్మాల దుకాణం వద్దు

పలమనేరు: పట్టణంలోని కేవీఎస్‌వీధిలో జనావాసాల నడుమ ఏర్పాటు చేసిన జంతు చర్మాల దుకాణాన్ని తొలగించాలని ఆ ప్రాంతానికి చెందిన స్థానికులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతానికి చెందిన నవాజ్, సయ్యద్ తదితరులు మాట్లాడుతూ చుట్టుపక్కల నివాసాలు ఉండేవారు దుర్గంధం భరించలేక పోతున్నారని తెలిపారు. భోజనం కూడా చేయలేక పోతున్నట్లు పేర్కొన్నారు. స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ రెండ్రోజుల్లో దుకాణాన్ని తొలగిస్తామని తెలిపారు.

హైకోర్టులో తెలుగు తీర్పుపై హర్షం

పలమనేరు: తెలంగాణ హైకోర్టులో 44 పేజీలు తెలుగులో తీర్పును వెలువరించడంపై స్థానిక తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి నిర్వాహకుడు తులసీనాథం నాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇదే విధంగా కింది కోర్టుల్లోనూ తెలుగులో వాదోపవాదాలు, తీర్పులు రావాలని కోరారు. ఏపీలోనూ ఈ విధానాన్ని అనుసరించి అమలు చేయాలని కోరారు.

కుప్పంలో విద్యా వెలుగులు

మారుమూల నియోజకవర్గమైన కుప్పంలో అంతంతమాత్రంగా ఉన్న అక్షరాస్యత పెంపు, ఉన్నత విద్య సాకారానికి నాడు దివంగత నేత రాజశేఖరరెడ్డి తీసుకువచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతగానో దోహదపడింది. తరువాత టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో పరిస్థితి మొదటికి వచ్చింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాకతో మరోమారు కుప్పం విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నిండాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న విద్యా, వసతి దీవెన పథకాలతో ఈ నాలుగేళ్లలో 38,178 మంది విద్యార్థులకు ఏకంగా 50.22 కోట్ల లబ్ధి చేకూరింది. దీంతో విద్యార్థులకు ఉన్నత చదువులపై ఆసక్తి పెరిగింది. తల్లిదండ్రులకు చదువుల భారం తప్పింది.



- చదువులకు భరోసా కల్పిస్తున్న జగనన్న విద్యా, వసతి దీవెన
- నాలుగేళ్లలో 38,178 మందికి రూ.50.22 కోట్ల లబ్ధి
- విద్యార్థుల్లో ఉన్నత చదువులపై పెరుగుతున్న ఆసక్తి
- తల్లిదండ్రులకు తగ్గిన పిల్లల చదువుల భారం



కుప్పంరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న జనరంజక పథకాల్లో జగగన్న విద్యా దీవెన, వసతి దీవెన పేద విద్యార్థుల పాలిట వరంగా మారింది. కుప్పం విద్యార్థులకు ఈ పథకాలు మరింత లబ్ధిని చేకూర్చిందనడం అతిశయోక్తి కాదు. గడిచిన నాలుగేళ్లలో విద్యా దీవెన (ఫీజు రీయింబర్స్‌మెంట్) ద్వారా నాలుగు మండలాల్లో 17,893 మంది విద్యార్థులకు రూ.31,72,25, 535 లబ్ధి చేకూరింది. వసతి దీవెన కింద 20,285 మంది విద్యార్థులకు రూ.18, 50, 39,124 సాయం అందింది. మొత్తం 38,178 మంది విద్యార్థుల ఈ రెండు పథకాల్లో రూ.50, 22,64,659 మేలు జరిగింది. ఈ నగదు మొత్తం ఎక్కడా పక్కదోవ పట్టకుండా నేరుగా విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో పారదర్శకంగా జమ అయ్యింది.

చదువులపై ఆసక్తి

సకాలంలో జగనన్న విద్యా దీవెన (ఫీజు రీఎయింబర్స్‌మెంట్), వసతి దీవెన పథకాలు అందుతుండడంతో విద్యార్థులకు చదువులపై ఆసక్తి పెరిగింది. పేద విద్యార్థులు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఆపై చదువులు సాగిస్తున్న వారికి సకాలంలో విద్యా దీవెన అందుతోంది. వసతి దీవెన కింద ఏటా ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఆపై చదువులకు రూ.20 వేల చొప్పున అందిస్తున్నారు. విద్యార్థులు చదువులపైనే ఏకాగ్రత పెట్టి ఉన్నత చదువులు కొనసాగిస్తున్నారు. తల్లిదండ్రులకు సైతం చదువుల భారం తగ్గడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగనన్నకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

డిగ్రీ కళాశాల పెట్టలేని చంద్రబాబు

సొంత నియోజక వర్గం కుప్పం నుంచి 35 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్నా చంద్రబాబునాయుడుకు ఏనాడు డిగ్రీ కళాశాల పెట్టాలన్నా ఆలోచనే రాలేదు. మహానేత రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి అయ్యే వరకు కుప్పంలో ప్రభుత్వ డిగ్రీ సాకారం కాలేదు. రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో డిగ్రీ కళాశాల కల సాకారం అయ్యింది. పేద విద్యార్థుల డిగ్రీ కష్టాలు తీరాయి. ఆయన తెచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో కుప్పం విద్యార్థుల బతుకుల్లో మార్పు వచ్చింది. నేడు జగనన్న వసతి, విద్యా దీవెన వరంలా మారాయి.

జగనన్నతోనే బీబీఏ సాకారమైంది



సీఎం జగనన్న అందించిన విద్యాదీవెన, వసతి దీవెనతోనే నాకు బీబీఏ చదువు సాకారమైంది. తండ్రి శీనప్ప అనారోగ్యంతో ఇంటికే పరిమితమయ్యారు. తల్లి శాంతమ్మపైనే కుటుంబ పోషణ పడింది. నా చదువు భారమైంది. నాలుగేళ్లల్లో జగనన్న విద్యా దీవెన కింద రూ.56 వేలు, వసతి దీవెన కింద రూ. 34 వేలు వచ్చింది. జగనన్నకు ఎప్పటికి రుణపడి ఉంటా.
– మునిరాజు, జరుగు గ్రామం

విద్యా దీవెనతోనే బీటెక్



జగనన్న విద్యా దీవెనతోనే బీటెక్ కల సాకారమవుతోంది. బీటెక్ చేసి ఇంజినీరింగ్ కావాలన్నదే చిన్ననాటి కోరిక. నా కలకు జగనన్న విద్యాదీవెన ఎంతగానో ఉపయోగపడుతోంది. తల్లిదండ్రులపై ఆధారపడకుండా విద్యాదీవెన, వసతి దీవెనలతో చదువుకుంటున్నా. విద్యాదీవెన కింద 18,500, వసతి దీవెన కింద రూ.10 వేల లబ్ధి చేకూరింది. – చరణ్‌తేజ్, బీటెక్ సెకెండియర్, గుడ్లనాయనపల్లె

విద్యార్థులకు వరం



నా కుమార్తె వనిత మూడవ సంవత్సరం డిగ్రీ పూరైందంటే విద్యాదీవెన సాయంతోనే. ప్రస్తుతం నా కుమారుడు ఆదికి కూడా విద్యాదీవెన వస్తుందన్న ధైర్యంతోనే డిగ్రీ చదివిస్తున్నా. విద్యాదీవెన లేకపోతే మా లాంటి పేదల ఇబ్బందులు చెప్పనలవి కాదు. ఇలా ఎంతో మందిపిల్లల ఉన్నత చదువులకు సాయపడుతున్న జగనన్న చల్లగా ఉండాలి.
– వెంకటేష్, గుడ్లనాయనపల్లె

మాపై ఆధారపడడం లేదు



నా కొడుకు మునిరాజు బీబీఏ చదువుతున్నాడు. డబ్బుల కోసం మాపై ఆధారపడడం లేదు. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన డబ్బులే చాలంటున్నాడు. మా పని సులువైంది. ఇంకో నలుగురు బిడ్డలు ఉన్నా చదువుకునేవారు. ఎప్పటికీ జగన్‌మోహన్‌రెడ్డే సీఎంగా ఉండాలా.
– శాంతమ్మ, జరుగు గ్రామం

చెస్ విజేతలకు బహుమతులు

పుంగనూరు: పట్టణంలోని రెండు ప్రభుత్వ హైస్కూళ్లలో వారం రోజుల పాటు నిర్వహించిన చెస్ పోటీల్లో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లను హెచ్ఎం రుద్రాణి ప్రదానం చేశారు. శుక్రవారం జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో 14 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే 2వ తేదీ జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లే విద్యార్థుల చార్జీలకు గాను లయన్స్‌క్లబ్ ప్రతినిధులు త్రిమూర్తిరెడ్డి, సురేష్, రఘుపతి, రజి అహమ్మద్ కలసి రూ.10 వేలు విరాళంగా అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ కార్మికులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న హరిరావు

పుంగనూరు: ప్రైవేటు ఎలక్ట్రికల్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర కార్యదర్శి హరిరావు కోరారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలో ఎలక్ట్రికల్ కార్మికుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాల్‌రాజు హాజరైయ్యారు. హరిరావు మాట్లాడుతూ కార్మికులు ఎవరైనా విద్యుత్‌షాక్‌తో మరణిస్తే రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలన్నారు. ప్రతి మండలంలో ఎలక్ట్రికల్ సర్వీస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలోని 5 లక్షల మంది ఎలక్ట్రికల్ వర్కర్లకు, వారి కుటుంబాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వృత్తికి సంబంధించిన పరికరాలు కొనుగోలు చేసే సమయంలో రూ. 2లక్షలు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. సంఘ ప్రతినిధులు అనంతనారాయణ, సురేంద్ర, జియావుల్, బాలసుబ్రమణ్యం, శంకర తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష



పుంగనూరు: మాట్లాడుతున్న పెద్దిరెడ్డి, పక్కన ఎంపీపీ భాస్కర్‌రెడ్డి

పుంగనూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించిన మేరకు జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు గుర్తించి పరిష్కరించేలా పని చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి సూచించారు. శుక్రవారం మండల కార్యాలయంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి పీఏ చంద్రహాస్, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డితో కలసి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ ప్రతి 50 గృహాలకు ఒక వలంటీర్, ఒక గృహసారథి ఉన్నారని తెలిపారు. సచివాలయాల ద్వారా గుర్తించిన సమస్యలతో పాటు సురక్ష కార్యక్రమంలో జూలై 31 వరకు ప్రతి రోజూ ప్రతి కుటుంబం దగ్గరకు వెళ్లాలన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత నియోజకవర్గం ఆదర్శంగా ఉండేలా ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. అలాగే కుటుంబ సమస్యలు కూడా గుర్తించి పరిష్కరించడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అందరు సమష్టిగా భాగస్వాములు కావాలని పెద్దిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంజిబాబు, చంద్రారెడ్డి యాదవ్, రమణ, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



బేలుపల్లెలో అవగాహన కల్పిస్తున్న వలంటీర్లు, నాయకులు



ఎల్లంకివారిపల్లె సర్వేలో పాల్గొన్న నాయకులు

పేదలకు రక్ష..జగనన్న సురక్ష

బైరెడ్డిపల్లె: జగనన్న సురక్ష కార్యక్రమం పేదవారికి రక్షణగా నిలిచే విధంగా మండల పరిధిలోని వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు, అధికారులు ముమ్మరంగా సర్వే చేస్తున్నారు. జూలై 1 నుంచి సచివాలయాల వద్ద నాలుగు వారాల పాటు క్యాంపుల నిర్వహణ, అన్ని రకాల వినతుల పరిష్కారానికి చర్యలు, 11 రకాల సేవలకు సర్వీస్ చార్జీలు లేకుండా ఉచితంగా అందిస్తున్నట్లు ప్రజలకు వివరిస్తున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. మండల వ్యాప్తంగా సర్వే జోరుగా సాగుతోంది.

సమగ్రసర్వే

పులిచెర్ల(కల్లూరు): జగనన్న సురక్షపై శుక్రవారం మండలంలోని ఎల్లంకివారిపల్లెలో ఇంటింటా సమగ్ర సర్వే నిర్వహించారు. ప్రతి కుటుంబంలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సైపుల్లా, ఆనంద, రాజమూర్తి, కృష్ణమూర్తి, కాలేషా, పంచాయతీ కార్యదర్శి బాబు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు విడుదల



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రెడ్డెప్ప

కుప్పం: కుప్పం మున్సిపల్ పరిధిలో ఇప్పటి వరకు పూర్తయిన అభివృద్ధి పనులకు నిధులు విడుదల అయినట్లు చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంజూరు చేసిన రూ.66 కోట్ల నిధులతో చేపట్టిన పనుల్లో పూర్తయిన వాటికి కాంట్రాక్టుల ఖాతాలకు నిధులు జమ అయ్యాయని పేర్కొన్నారు. జరుగుతున్న అన్ని పనులకు బిల్లులు మంజూరు అవుతాయన్నారు. వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని సూచించారు. వార్డు కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు కలసి కట్టుగా మున్సిపల్ అభివృద్ధికి పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనులు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ పాల్గొన్నారు.

నేటి నుంచి జగనన్న సురక్ష

చౌడేపల్లె: : మండలంలో శనివారం నుంచి 27వ తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుధాకర్ తెలిపారు. మండలంలో రెండు టీములు సచివాలయాల వారీగా ప్రజల సమస్యలను తెలుసుకుని, అక్కడిక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. శనివారం ఏ.కొత్తకోట సచివాలయ పరిధిలో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించుకోవాలని తెలిపారు.

గంగవరం మండలంలో..

గంగవరం: మండలంలో శనివారం నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో తాజ్‌మస్రూర్ తెలిపారు. జూలై నెలాఖరు వరకు రోజుకో సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. శనివారం కీలపట్ల, గండ్రాజుపల్లి-1 సచివాలయాల పరిధిలో కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, ఆదాయం, బర్త్ సర్టిఫికెట్లతో పాటు మరణ, వివాహ ధృవీకరణ పత్రాలు, మ్యుటేషన్, కరెక్షన్లు, ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం, పంట సాగుల హక్కు పత్రాలు, హౌస్ హోల్డ్ స్ప్లిట్, కొత్త రేషన్ కార్డు, రేషన్ కార్డు విభజన డాక్యుమెంట్లను జారీ చేస్తామని వివరించారు.

రామకుప్పంలో..

రామకుప్పం: మండలంలో శనివారం నుంచి జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాధాకృష్ణ తెలిపారు తహసీల్దార్ మురళి బృందం, తన ఆధ్వర్యంలో ఒక బృందం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శనివారం రామకుప్పం-1, 4వ తేదీ రామకుప్పం-2 పంచాయతీల్లో కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న సోమశేఖర్‌రెడ్డి

సదుం: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. ఎర్రాతివారి పల్లె, బూరగమంద, నడిగడ్డ, చెరుకువారిపల్లె సచివాలయాల్లో జగనన్న సురక్ష అవగాహన సమావేశాలు శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలులో సమస్యలుంటే గుర్తించాలని ఆయన కోరారు. వైస్ ఎంపీపీ అమరావతి. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పంటల బీమా ఖరీఫ్ జాబితా విడుదల

సోమల: మండలంలో 2022వ సంవత్సరంలో ఖరీఫ్ టమాటా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం మంజూరైందని వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జాబితాను రైతు భరోసా కేంద్రాల్లో జూలై 3వ తేదీ వరకు ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు జాబితా సరిచూసుకుని ఏదైన అభ్యంతరాలు ఉంటే రైతు భరోసా కేంద్ర సిబ్బందికి లిఖిత పూర్వకంగా తెలియజేస్తే, వాటిని పరిశీలించి తుది జాబితాలో చేరుస్తారని తెలిపారు. 11 పంచాయతీలకు గాను రూ.1.44 లక్షలు మంజూరైనట్లు వెల్లడించారు.ఈ మొత్తాన్ని జూలై 8వ తేదీన రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేస్తారని పేర్కొన్నారు. వీఏఏ వనజ, పంచాయతీ కార్యదర్శి దివ్య భారతి పాల్గొన్నారు.

సోమల: మండలంలో 2022 ఖరీఫ్ టమాటా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి బీమా మంజూరైందని వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ శుక్రవారం తెలిపారు. వీటికి సంబంధించిన జాబితాను 13 రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. 11 పంచాయతీలకు గాను రూ. 1.44 లక్షలు మంజూరైనట్లు వెల్లడించారు. వీఏఏ వనజ,పంచాయతీ కార్యదర్శి దివ్య భారతి పాల్గొన్నారు.

దయాలసిస్ సెంటర్‌కు భూమి పూజ



శిలా ఫలకాలను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, క్లబ్ సభ్యులు

వి.కోట: మండలంలోని ఓగు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో లయన్స్‌క్లబ్ వారు ఏర్పాటు చేస్తున్న డయాలసిస్ సెంటర్ స్థానిక ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కిడ్నీ వ్యాధుగ్రస్తులు సుదూరప్రాంతాలకు వెళ్లనవసరం లేదని తెలిపారు. లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు సురేంద్రగౌడు, సంస్థ గవర్నర్ వినూతప్రకాష్, చంద్రారెడ్డి, రామచంద్రన్, గంగాధర్, రాజారెడ్డి, నాగభూషణం, పుంగనూరు, కుప్పం, చి త్తూరు, హార్సిలీ హిల్స్, పలమనేరు సంస్థల సభ్యు లు, మండల సంస్థ కార్యదర్శి తుకారాం పాల్గొన్నారు.

బదిలీ అయిన గురువులకు సన్మానం



కొలమాసనపల్లెలో గురువులకు సన్మానం

పలమనేరు: మండలంలోని ముడివారిపల్లె ప్రాథమిక పాఠశాలలో పదేళ్లపాటు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన నటరాజ, ఏడేళ్లపాటు పనిచేసిన లత బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఇదే పాఠశాలకు బదిలీపై వచ్చి విధుల్లో చేరిన హెచ్ఎం శిరీషను ఆహ్వానించారు. అలాగే మండలంలోని కొలమాసనపల్లె ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన హెచ్ఎం విజయకుమార్, మునిరత్నం, సుబ్రమణ్యంను గ్రామస్తులు, రత్నా బయోటెక్ అధినేత రత్నారెడ్డి సన్మానించారు. ఇదే పాఠశాలకు నూతన హెచ్ఎంగా విధుల్లో చేరిన ఈశ్వర్‌ప్రసాద్‌ను స్వాగతించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ సభ్యురాలు నాగరత్న విజయ్, పీసీ చైర్మన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ముడివారిపల్లెలో సన్మానం

లైన్‌మన్‌కు సత్కారం



బైరెడ్డిపల్లె: బైరెడ్డిపల్లె ట్రాన్స్‌కో కార్యాలయ లైన్‌మన్ రాజారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం సిబ్బంది సత్కరించారు. ఏఈ హేమచంద్రుడు మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్నలను అందుకున్నారని కొనియాడారు. అనంతరం రాజారెడ్డి దంపతులను సత్కరించారు.